# 'కల చెదిరింది 'కథ మారింది

మన్నెం శారద

భారతి మరోసారి తనపాదాలవైపు మురిపెంగా చూసుకొంది అప్పుడామె మనసు ఆనందంతో ఉప్పొంగిపోయింది.

ఆ అసుర సంధ్యవేళ!

అస్తమిస్తున్న సూర్యభగవానుడి తాలుకు కాంతిపడి ఆమెపాదాలు మరింతముద్దుగా ఎర్ర బంతి పూలలా మెరుస్తున్నాయి.

తడిపాదాలను గుడతోతుడిచి, అప్పుడే కుంకుడురసంలో కడిగిన వెండిపట్టీలు కాళ్ళకు బిగించి శీలలు గట్టిగాతిప్పింది భారతి.

ఎర్రగాపండిన గోరింటాకుతో, గజ్జెలు వ్రేలాడుతూన్న పట్టీలతో గోధుమరంగు వన్నెలోవున్న ఆ పాదాలు ఆమెతాలూకు మహత్తరమైన రూపానికి మొదటిమెట్టులావున్నాయి

భారతి పాదాలను అల్లల్లాడించింది,

అవి పూలగుత్తుల్లా కదిలేయి!

గోదావరి తరంగాలలా నాట్యంచేసేయి!

ఆకదలికలలో ఏవో తీయని భావనలు!

గుండెలోంచివళ్ళంతాప్రాకి పెదవివంపుల్లో దూరి, బుగ్గలపై పరచుకొని ఎర్రని కెంపుల్లా-మోదుగపువ్వుల్లా-ఆమె చెక్కిళ్ళకి సింధూరం పూసేయి!

ఆమెమనసు ఆమెదగ్గరలేదు.

చంద్రంచుట్టూ పరిభ్రమిస్తోంది!

తనపాదాలంటే చంద్రానికెంత ఇష్టం!

ప్రతి ఆడదానికీ చెప్పుకోలేనివి,తలచుకుంటే మనసుని పరవశింపజేసే ఎన్నో-ఎన్నెన్నో మధురానుభూతులుంటాయి అది రూలు!

చంద్రం మొదటిసారిగా తన పాదాల్ని ముద్దుపెట్టుకున్నప్పుడు తనెంతో కంగారు పడింది! తర్వాత బోలెడంత సిగ్గుముంచు కొచ్చింది!

"ఛీ! ఇదేంపని?" అని కసిరింది తను

"నీకు తెలియదు భారతీ! నీఅందంలో వున్న గొప్పతనం! నీఅందమైన పాదాలు నీ లోని చక్కదనానికి తొలిమెట్టు! నేనే కవినై వుంటే నీపాదాలమీద కవిత్వంరాసి 'భారతీ పాదపద్మ శతకం' అని పేరుపెట్టి మార్కెట్ లోకి వదిలేవాడిని! నేను కవినికాదు! కనుకనే కళ్ళతోచూసి ఆనందించి వూరుకోలేక ముద్దు పెట్టుకున్నా" అన్నాడు చంద్రం.

ఆతర్వాత భారతికి ప్రతిరాత్రి ఆమాటలు గుర్తొచ్చేవి. అదివరకెప్పుడూ పరీక్షగాచూడని తనపాదాల్ని తనే పరీక్షగా చూసుకుని నవ్వుకునేది!

రానురాను వాటిపట్ల తనకో ప్రత్యేకశ్రద్ధ ఏర్పడింది. వెన్నరాసి సున్నిపిండితో కడిగేది. మారాంచేసి మువ్వలున్న వెండిపట్టీలు కొనిపించుకొని పెట్టుకుంది. తరచూ గోరింటాకు పెట్టుకుని మురిసిపోయేది.

ఇన్నాళ్ళూ యువరాణిలా తిరిగిన తన పాదాలు పట్టాభిషేకంజరిగి కిరీటంధరించిన మహారాణిలా ఠీవిగా, దర్పంగా వుండటాన్ని కూడ గమనించింది.

ఎర్రగాపండిని తనపాదాల్ని తమకంతో చూసేవాడు చంద్రం చంద్రం అలాతనని గమనించడం ఎంతో గర్వాన్ని కలిగించేది భారతికి.

తన అందాన్ని తానుకోరుకున్న మగవాడు పొగిడినప్పుడేగా ఏఆడదానికైనా ఆనందం! ఏమివ్వడానికైనా సిద్ధపడేదీనూ!

భారతికలలు పండలేదు భారతి వివాహం శేఖరంతో కుదిరింది.

భారతి మ్రాన్పడిపోయిందప్పుడు.

తను చంద్రానికి కాకుండాపోవడం భారతి వూహించుకోలేకపోయింది. సహించలేకపోయింది, భోరుమని ఏడ్చింది.

పరుగున చంద్రం దగ్గరకెళ్ళింది. ఏగుడిలోనైనా తనమెడలో పసుపుకొమ్ము కట్టమంది. కట్టుగుడ్డలతో వస్తానని బ్రతిమలాడింది. కనీసం తెగించి లేవదీసుకుపొమ్మంది.

అతన్ని ప్రార్థించింది, వేడుకొంది, మొర పెట్టుకొంది.

అతనేమీ మాట్లాడలేదు భారతికి అతని ప్రవర్తన నిస్పృహని కలిగించింది. ఆమె భోరుమనిఏడుస్తుంటే చంద్రం మెల్లగ అన్నాడు

"భారతి పెద్దవాళ్ళమాటని త్రోసిపుచ్చి. మనం ఎదురుతిరిగితే మనకిభవిష్యత్తువుండదు నువ్వెక్కడున్నా సుఖంగావుండాలి అదే నా కోరిక! నీరూపం నాగుండెల్లోంచి చెరిగిపోదు భారతీ. కాని అందర్నీ ఎదురించి నిలబడగల ధైర్యం నాకులేదు. నన్ను క్షమించు."

అతని మాటలు నమ్మలేనట్టుగా చూసింది భారతి.

"నువ్విలా మాట్లాడుతున్నావా చంద్రం!" అంది అయోమయంగా.

చంద్రం అదోలా నవ్వేడు. ఆమె పాదాలపైన చేత్తో సున్నితంగారాశాడు. ఆక్షణంలో ఆమెకి తనపాదాలపైన గొంగళీపురుగులు పాకుతూన్నట్లనిపించింది.

చివాల్న పాదాల్ని వెనక్కి తీసుకొంది.

అతను అర్థమయ్యేడు. ప్రేమించినఆడదాని కోసం ఆరాటం, తపన, ఆపేక్ష, అనురాగం,


**భారతి ఏదోఅనబోయేంతలోనే అతనిచేతులు ఆమెపాదాల్ని స్పృశించేయి అతను ఎంతో సున్నితంగా ఆ పాదాల్ని చుంబించేడు. భారతిలో ప్రకంపనలు వెల్లువలా పైకిలేచేయి! ఆ తాకిడికి తప్పొప్పుల మధ్య ఆమె నిర్మించుకున్న అడ్డుగోడ ఫెళ్ళున కూలిపోయింది....**

అభిమానం, ఆరాధన లేని మగవాడిని వేడుకోవడం ప్రార్థించడం తెలివితక్కువతనమని భారతి తెలుసుకుంది.

ఆమె హృదయం అగ్నిగోళంలా భగ్గుమంది!

ఆమె సున్నితమైన మనస్సు అతను చేసిన వంచనని సహించలేకపోతోంది!

—ఓ రకమైన నిర్లిప్తతతోనే ఆమెశేఖరం జీవితంలో ప్రవేశించింది. శేఖరంలోని మంచి



తనం—తనపట్ల అతను చూపేఆదరణ భారతిని తిరిగి ఓ మనిషిగా చేసేయి.

అయినా అప్పుడప్పుడూ—తన పాదాల్ని చూసుకొన్నప్పుడు చంద్రం గుర్తొచ్చేవాడు!

వెన్నెల రాత్రులలో కొబ్బరిచెట్ల నీడన కూర్చుని కబుర్లు చెప్పుకొన్న సంఘటనలు-సాయం సంధ్యలో చెరువు గట్లపై తిరిగిన రోజులు-ఎన్నో! ఎన్నెన్నో జ్ఞాపకాలు!

'ఏవిటి? తనిలా చంద్రాన్ని ఎందుకు తలచుకొంటున్నట్లు?' అప్పుడు భారతి తప్పు చేసినట్లు సిగ్గుపడేది.

నిర్మలంగా నిద్రపోతూన్న భర్తనిచూసి నిట్టూర్చేది!

తన మనసులో యింత మలినం వుందని తెలిస్తే అతని మనసెలా వుంటుంది?

గుండె పగిలిపోదూ?

అయినే తనేం కాని పని చేసిందని?

వయసు వికసీ వికసించని రోజుల్లో తాను ప్రేమలోపడటం – అతన్నే కట్టుకోవాలనుకోవటం తప్పా? నీయొతల్లానికి ప్రవహించటం ఎంత ధర్మమో—వల్ల విస్తూన్న ఓ హృదయం మరో మనసుని వెదుక్కోవటం అంతేధర్మం!

* * *

భారతికి యిద్దరు చక్కనిపిల్లలు! [illegible]తో ఆమెకు కాలం యిట్టే గడచిపోతుంది.

భారతి తలలో అక్కడక్కడా తెల్ల వెంట్రు

కలు। సన్నగావుండే భారతి యిప్పుడు కా_స వళ్ళుచేసి హుందాగా వుంటోంది.

తనని దగ్గరకి రానివ్వకుండా మరీ పంతులమ్మలా బెదిరిస్తున్న భారతినిచూస్తే శేఖరానికి కోపమొస్తుంది.

"ఏవిటి భారతీ! మనం అప్పుడే ముసలాళ్ళమయిపోయేమా? నీకిప్పుడు వయసెంత? ముప్ఫయి" అంటూ విసుక్కుంటాడు నవ్వుతూ

భారతి చిరుకోపంతో "ముసలితనం వయసునిబట్టి రాదు. మన వయసు ఎలావున్న ఎదుట పిల్లలు వున్నారు."

"ఏవిటో నువ్వు మరీ నన్ను యిబ్బంది పెట్టేస్తున్నావు. మిఠాయి పొట్లంలా వున్న నిన్ను చూస్తూ నిగ్రహించుకోవటం నాకు చేతకాదు." శేఖర్ మీద మీదకి వొస్తూంటే భారతి నవ్వాపుకుంటూ దూరం జరిగి.

"అంత అందంగా వున్నానా?" అనేది కవ్వింపుగా.

"మాటల్లో చెప్పటం నావల్లకాదు" మత్తుగా చూస్తాడు శేఖర్.

భారతికి ఒకటేబాధ! అతను ఈ పదేళ్ళ కాపురంలో తన అందంగురించి రకరకాల వ్యాఖ్యానాలు చేసేవాడు. పసిమిఛాయగా లేకపోయినా కాంతిగా మెరిసే తన చర్మాన్ని, సన్నగా రివటలా లేకపోయినా బొద్దుగా ముద్దబంతిలా వున్న తన శరీరాన్ని, సూదిగా కొనదేలి లేకపోయినా తమాషాగా వుండే తన ముక్కుని, చెంపకి చేరదేసి లేకున్నా మెరిసే తన కళ్ళని - ఎన్నో సందర్భాల్లో, ఎన్నో రకాలుగా వర్ణించి పొగిడేవాడు. కాని తాను ఆశించినట్లు-తాను కోరుకున్నట్లు-తాను ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కాపాడుకొంటూన్న పాదాలు మాత్రం శేఖర్ని ఏవిధంగానూ ఆకర్షించుకోలేక పోయేయి!

వాటిమీద అతని దృష్టిపడాలని భారతి అనేక ప్రయత్నాలు చేసేది.

గోరింటాకు పెట్టుకున్నప్పుడు "ఎలా పండింది?" అని తన పాదాలని ప్రత్యేకించి అతనికి చూపించేది.

శేఖర్ నవ్వి "చేతులకి పెట్టుకోలేదా?" అనేవాడు.

భారతికి తిరిగి నిరుత్సాహం! చంద్రాన్ని మైమరపించిన తన పాదాలు శేఖర్ని కదిలించవేం? తన పాదాల్లో నిజంగా తానూహించిన సొగసులేవా?

—భారతి వూహల్లోంచి బయటపడేసరికి చుట్టూ చీకటి తెరలు దిగేయి.

భారతి దీపం వెలిగించి ఆ వెలుగులో మళ్ళీ తన పాదాలనొకసారి తమకంగా చూసుకొంది.

కుడిపాదం వెండిపట్టీ క్రిందుగా కొద్దిగా నల్లగా.... 'ఏవిటిది? మసి అయ్యిందా?' భారతి చేత్తో గట్టిగా రుద్దింది. కాని, అది చెరగలేదు.

'మచ్చ.... ఏదో మచ్చపడింది'

'దురదలేదు. కాలినట్లు గుర్తులేదు। తనకు తెలియకుండా ఎలా కాలుతుంది?'

భారతి ఆలోచనల నుండి తేరుకోకమునుపే పిల్లలు ఆటనుండి వచ్చి ఆకలంటూ మీద పడ్డారు.

భారతి లేచి వాళ్ళకి కాళ్ళూ చేతులూ కడిగి అన్నం వడ్డించింది. ఆ వెంటనే శేఖర్ వచ్చేడు. అతని పనులు చూసి యిల్లు సర్దుకునేసరికి రాత్రి పదిగంటలు దాటింది.

శేఖర్ కబుర్లు చెబుతూనే నిద్రపోయేడు.

భారతి కాలిమీద మచ్చ సంగతి భర్తకి చెబుదామనుకుంది. కాని.... అతను నవ్వుతాడు. తేలిగ్గా తీసేస్తాడు అందుకే భారతి ఆ ప్రయత్నం విరమించుకొంది.

* * *

భారతి ప్రతిరోజూ ఎన్ని పనులున్నా కాలిమీద మచ్చని పరిశీలించడం మానలేదు.

ఆ మచ్చ ఏమై వుంటుంది?

కాలితే తెల్లమచ్చపడి మానాలికదా! గోకితే ఎర్రవుండు పడాలికదా! మరి యిదిలా నిలచిపోయిందేవిటి? భారతికి ఎక్కడలేని దిగులు! అందమైన తన పాదం మీద చూడలేనట్లు వెలిసిందీ పాడు మచ్చ!

నెలరోజులవుతూన్నా ఆ మచ్చ తగ్గనూ లేదు! పెరగనూలేదు!



మన....

రైలు దిగాడు అతి తెలివి అప్పారావు.

టిక్కెట్ అడిగాడు టి.సీ.

"మన రైలే కదండీ.... టిక్కెట్ ఎందుకు?..." అన్నాడు అప్పారావు.

"మన జైళ్ళకీ మనం కాక ఎవరు వెడతారు.... పద...." అన్నాడు టి సీ.

—బి. వసంత (పాలి)


నరముల బలహీనత, గుప్త రోగములకు ఉత్తమ చికిత్స!

పెండ్లి ముందు, పెండ్లి తర్వాత సంప్రదించండి:



(Govt. Regd.)
Dr. Z. H. ROY
Dr. K. Kesava Rao
(Govt. Regd)

ఆసియా క్లినిక్

ఆర్.టి.సి. క్రాస్‌రోడ్, సంధ్య టాకీస్ ఎదుట, హైద్రాబాద్-500020.

కృష్ణాటాకీస్ వద్ద, కడప-1



B.Ed. M.Ed. B.Ed. M.Ed. B.Ed. M.Ed. B.Ed. M.Ed. B.Ed. M.Ed. B.Ed. M.Ed. B.Ed. M.Ed. B.Ed.

FOR BETTER CAREER IN TEACHING. BE A TRAINED TEACHER.

JOIN

B.Ed & M.Ed.

(BY CORRESPONDANCE COURSES)



ALL GRADUATES & POST-GRADUATES ARE ELIGIBLE FOR ADMISSION.

EXAMINATION CENTER: GUNTUR.

ESTD: 1976. PHONE: 25520.

PRASAD College Of Education.

BRUNDAVAN GARDENS, GUNTUR-522006. (RECOGD)

M.Ed. B.Ed. M.Ed. B.Ed. M.Ed. B.Ed. M.Ed. B.Ed. M.Ed. B.Ed. M.Ed. B.Ed. M.Ed. B.Ed.



బహుమతి

"నా ఆపరేషన్ అయిన తరువాత మీకు మంచి బహుమతి ఇస్తా" అన్నాడు అప్పారావు డాక్టర్ కైలాసంతో.

"నాకా అదృష్టం లేదులెండి...." భారంగా అన్నాడు డాక్టర్ కైలాసం.

–డి. నాగేశ్వరరావు (విశాఖపట్నం)

ఆ రోజు భారతి పరధ్యానంగా స్నానం చేస్తున్నది. వళ్ళు తోముకుంటూన్న ఆమె ఒక్కసారిగా ఉలిక్కిపడింది. పొట్టమీద సరిగ్గా పాదంమీదలాంటిదే మరో మచ్చ! భారతి నిలువునా వణికిపోయింది.

గబగబా రెండు చెంబులు పోసుకుని చీర చుట్టుకుని బయటపడ్డది. వెలుగులో మరోసారి పరీక్షగా పాదం మీద మచ్చతో పోల్చిచూసుకుంది. అవును! రెండూ ఒక్కలాగే వున్నాయి!

వంటిమీద యింకెక్కడైనా వచ్చేయా?

భారతి అద్దంలో వెనక్కి తిరిగి చూసుకొంది.

భారతి అదిరిపడింది!

వీపు మధ్యభాగంలో మరొకటి!

అంటే... అంటే తనకి చర్మవ్యాధి ఏదో వస్తున్నది! అది వళ్ళంతా ప్రాకి, తను భయంకరంగా.... భారతికి కళ్ళనీళ్లొచ్చేసేయి!

ఒంటరిగా ప్రక్కమీద పడుకుని కుళ్ళికుళ్ళి ఏడ్చింది.

తన చిన్నప్పుడు ప్రక్కింటి పారిజాతానికి యిలానే వళ్ళంతా మచ్చలు వచ్చేసేయి! పారిజాతంలా వుండే పారిజాతం ఆరునెలల్లో కాలినుసయినట్లు నల్లగా ఒళ్ళంతా పొడలతో వికృతంగా మారిపోయింది!

అమ్మమ్మ మాత్రం ఆమెని చూసి జాలిపడేది కాదు. 'పాడుముండ! పాడు తిరుగుళ్ళు తిరిగింది. అనుభవిస్తోంది" అనేది.

భారతికి అర్థమయ్యేదికాదు "తిరిగితే మాత్రం వళ్ళెందుకు అలా అయిపోవాలి? ఎండ తగిలా?" అనుకునేది

రాను రాను భారతికి అర్థమవ్వసాగింది. 'రక్తం చెడిపోవటంవల్ల అలాంటి జబ్బు సంప్రాప్తిస్తుందని- ఆ రోగమున్న వ్యక్తులతో సంబంధం పెట్టుకున్నవారికి కూడ ఆ జబ్బు వస్తుందని....'

భారతి వీపుమీద ఛెళ్ళున చరచినట్లువులిక్కిపడింది.

తను కూడ పారిజాతంలా.... భారతి అంతకుమించి ఆలోచించలేక వెక్కెక్కి ఏడ్చింది.

'భగవాన్! అలా కాకూడదు!' ఆమె




నూతన యవ్వనం పొందండి. సంతానవంతులుకండి!

చర్మవ్యాధుల నుండి విముక్తులుకండి!

హస్తప్రయోగము వలన కలుగు నరముల బలహీనత, శీఘ్రస్ఖలనము; అంగము చిన్నదగుట, అవసరకాలమందు అసంతృప్తి, సంతానము లేకపోవుట, సమస్త చర్మవ్యాధులకు అద్భుత చికిత్స, పోస్టుద్వారా చికిత్స కలదు. ప్రతి ఆదివారం భీమవరం షణ్ముఖ లాడ్జీయందు ఉ. 8 నుండి సా. 6-30 వరకు క్యాంపు కలదు.

డా. డి. మార్కండేయులు ఆయుర్వేదభిషక్

సెక్సు అండ్ స్కిన్ స్పెషలిస్టు పామర్రురోడ్, గుడివాడ-521301, ఫోన్స్: 528, 540




ఎన్నికలలో
మన్నికలలో
పేరెన్నికగన్న
రంగులు

Mfg. by: R.T. MEHTA & CO., BOMBAY
SOLE DISTRIBUTORS IN: ANDHRAPRADESH & ORISSA.
PHONE: 72136.
SUDHAKAR AGENCIES
11-52-31-GUDIWADAVARI St., VIJAYAWADA-1
GANESH

మోకాళ్ళ మీద తలపెట్టుకుని కన్నీళ్ళకార్చింది.

ఆరునెలల క్రితం జరిగిన ఓ సంఘటన భూతద్దంలో కన్పడి ఆమెని వెక్కిరించింది.

ఆరోజు!.... భారతి కుచ్చెళ్ళు పైకి దోపి వీధి వాకిట నీళ్ళు జల్లుతోంది!

శేఖర్ వేసవి శెలవుల్లో పిల్లల్ని అమ్మమ్మ గారింట్లో వదిలి రావటానికి వూరెళ్ళేడు.

భారతి పరధ్యానంగా ముగ్గుపెడుతోంది!

"భారతీ!"

ఆ పిలుపుకి ఈ లోకంలోకివచ్చి ఎదురుగా నిలబడ్డ అపరిచితుణ్ణి అనుమానంగా చూసింది.

"నేను భారతీ! చంద్రాన్ని! మరచిపోయేవా?" చంద్రం ఆమె పాదాలవైపు చూస్తూ అన్నాడు.

భారతి కుచ్చెళ్ళు క్రిందకి లాగి "నువ్వా?" అంది ఆశ్చర్యంగా.

"అవును. మొన్న వూరెళ్తే నువ్విక్కడ వున్నావని చెప్పేరు చూసిపోదామని వచ్చేను"

భారతి మౌనంగా నిలబడింది.

"నీకు తెలుసుగా! నేను మనసు విరిగి మిలిటరీలో జాయినయిపోయేను. చాలా యేళ్ళుగా నేను యిటువేపు రానేలేదు. అమ్మా నాన్న చచ్చిపోయేలోపున ఓసారి చూడాలని గమ్మంటే చూసిపోదామని వచ్చేను. మిలిటరీ వాళ్ళం! ఎప్పుడు ఛస్తామో తెలియదు. నిన్ను కూడా చూసివెళ్దామనిపించి...." అన్నాడు.

ఆమె ఆలోచనల్నుండి తేరుకోకముందే చంద్రం నవ్వుతూ అడిగేడు. "పదేళ్ళక్రితం జరిగిందే మనసులో పెట్టుకుని గుమ్మంలోంచే పొమ్మంటావేమిటి? నిన్ను పోగొట్టుకున్నందుకు క్షణక్షణం నిన్ను తలచుకుంటూ నరకం అనుభవిస్తూనే వున్నాను భారతీ!"

భారతి "అదేంలేదు, రా" అంటూ లోపలికి నడచింది. వెనకే అతను లోపలికి వచ్చాడు

భారతికి ఓ ప్రక్క తటపటాయింపుగానే వుంది' శేఖర్ లేనప్పుడు అతన్ని రమ్మనడం గౌరవమయిన పని కాదేమో!

మరోపక్క భర్తమీద ఆమెకు నమ్మకం వుంది' తనుచేసిన ప్రతిపనినీ అతను గౌరవిస్తాడు'

పైగా తన అందమైన సంసారాన్ని చూసి.... చంద్రం తనని పోగొట్టుకున్నందుకు ఏడ్వాలి! ఇది తనకు అనుకోకుండా దొరికిన గొప్ప అవకాశం!

ఆవిధమైన వింతకోరిక ఆమెలో చోటు చేసుకుని ఆమెని యింకేమీ ఆలోచించనివ్వ లేదు

భారతి చంద్రానికి స్నానానికి నీళ్ళు పెట్టింది, కాఫీ టిఫిన్లు అందించింది.

నాలుగురకాల కూరలతో భోజనంపెట్టి తన భర్త గొప్పతనాన్ని తన పిల్లల ముద్దుముచ్చటలని వర్ణించి చెప్పింది.

చంద్రం భారతి కబుర్లు వింటూనే భారతిని పరిశీలిస్తున్నాడు. పదేళ్ళపైబడ్డా భారతిఅందం పెరిగిందేకాని తరగలేదు!

అదే చెబుతోంది భారతి సుఖంగా బ్రతుకుతున్న సంగతి!

"నువ్వు పెళ్ళి చేసుకోలేదా?"

భారతి ప్రశ్నకి చంద్రం నిరాశగా నవ్వేడు.

"నిన్ను పోగొట్టుకుని నేను మరొకరితో ఎలా బ్రతుకగలను?" అన్నాడు దిగులుగా.

భారతి ఎటో చూసింది. "పాత సంగతులెందుకు? నీకు తెలుసు అందుకు బాధ్యులెవరో!" అంది.

"అందుకే నన్ను నేను శిక్షించుకుంటున్నాను".

రాత్రి అతనికి డాబామీద పక్కవేసి మంచినీళ్ళుపెడుతూ "పడుకో చంద్రం! రేపు మాట్లాడుకుందాం" అంది.

"భారతీ! కాస్సేపు కూర్చోరాదూ!"

భారతి పిట్టగోడకానుకుని నిలబడింది. కొబ్బరి ఆకుల సందుల్లోంచి కత్తిరించినట్లు వెన్నెల రేఖలు!

"భారతీ! నువ్వు సుఖంగా బ్రతుకుతున్నందుకు నాకెంతో సంతోషంగా వుంది. కాని.... ఎప్పుడయినా....ఏ క్షణమైనా నేను నీకు గుర్తొస్తానా?" అడిగేడు.

భారతి తల దించుకొంది.

వెన్నెలలో వెండిపట్టీలతో ఆమె పాదాలు తెల్లకలువల్లా మెరుస్తున్నాయి!

ఆ పాదాలు చూసినప్పుడల్లా అతడు

PLEASE VISIT
R L C electronics
WHOLE SALE AND RETAIL SHOW ROOM
AT B-2/5 CHIKKADAPALLI MUNICIPAL COMPLEX
HYDERABAD-500 020
FOR ELECTRONIC HOBBY CIRCUIT KITS
RADIO, TAPE-RECORDER AND T.V
SPARE PARTS





మంచివాడు

"లోకంలో మంచివాడు ఎవరండీ?" అడిగాడు బాబు మాస్టర్ని.

"చెడు విననివాడు, కననివాడు, చెప్పనివాడు" అన్నారు మాస్టారు.

"అయితే పుల్లయ్య ఊళ్ళో అందరికంటే మంచివాడన్నమాట!" అన్నాడు బాబు.

"ఎలా తెలుసు?" అడిగాడు మాస్టారు.

"ఒక్క అతనికే చెముడు, గుడ్డి మూగ వున్నాయి" అన్నాడు బాబు చటుక్కున.

— టి. అంజయ్య (వరంగల్)

గుర్తొచ్చితీరతాడని వివాహిత-పిల్లల తల్లయిన ఆమె ఎలా చెప్పుకోగలదు?

చంద్రం అకస్మాత్తుగా పక్కమీందిలేచి "నువ్వు అనుమతిస్తే ఒక్కసారి.... ఒకేఒక్కసారి.... నీ పాదాల్ని తాకి నే చేసిన తప్పుకు క్షమాపణ చెప్పుకుంటాను" అన్నాడు.

భారతి ఏదో అనబోయేంతలోనే అతని చేతులు ఆమె పాదాల్ని స్పృశించేయి! అతను ఎంతో సున్నితంగా ఆ పాదాల్ని చుంబించేడు.

భారతిలో ప్రకంపనలు వెల్లువలా పైకి లేచేయి!

ఆ తాకిడికి తప్పొప్పుల మధ్య ఆమె నిర్మించుకున్న అడ్డుగోడ ఫెళ్ళున కూలిపోయింది.

ఆమె అయిష్టంగానే అతని చర్యలకి లొంగిపోతోంది.

అతని చేతులు మెల్లిగా.... మెల్లి మెల్లిగా ఆమెని తడుపుతుంటే కాదనలేని సితిలో— ఆమె మైకం కమ్మినట్టు నిలబడిపోయింది!

"వద్దు చంద్రం! నన్నొదులు!" అంటూనే అతని చేతుల్లో యిమిడిపోయింది భారతి.

ఆక్షణాల్నుండి విడివడి-బయటపడి క్రిందకి పరిగెత్తింది భారతి! దుఃఖం వెల్లువలా పొంగుకొచ్చింది! కన్నెగా వుండగా చేయని తప్పు అన్నీ తెలిసి చేసేసింది

తెల్లవారు ఝామునే వూరినుండి వచ్చిన భర్త ముఖం చూడలేక తలదించుకొంది.

శేఖర్ ఆమెస్థితిని గమనించి దగ్గరగా తీసుకొని "ఒక్కరోజు నేను లేనందుకే యిలా అయిపోవాలా?" అన్నాడు లాలనగా.

'ఒక్కరోజు దగ్గర లేనందుకే నా సర్వస్వం పోగొట్టుకున్నాను' అని ఏడ్వాలనిపించింది భారతికి.

కాని నిగ్రహించుకొంది,

చంద్రం మామూలుగా ఏమీ తెలియనట్లు క్రిందికొచ్చేడు. శేఖర్ చంద్రాన్ని నిష్కల్మషంగా ఆహ్వానించి యోగక్షేమాలడిగేడు. తన భార్యకి సంబంధించిన వ్యక్తిగా అతనికెంతో గౌరవం ఇచ్చి ఆప్యాయంగా చూసేడు.

భారతి మౌనంగా చూస్తూ వూరుకుంది.

భారతి మౌనంచూసి మెల్లగా తిరిగి ప్రయాణమయ్యేడు చంద్రం.

రాహువులా తన జీవితంలో ప్రవేశించి వెన్నెలలాంటి తన బ్రతుకుని కాటేసివెళ్తున్న చంద్రాన్ని చూస్తూ నిస్తేజంగా నిలబడిపోయింది భారతి

* * *

భారతి గుండెలో యిప్పుడు బడబాగ్ని వుంది.

శేఖర్‌ని చూసినప్పుడల్లా తప్పుచేసేనన్న బెదురు ఆమెని తరుముతూ వుంది.

కాని .... భారతి అనుకోకుండానే .... శేఖర్నుండి తన తప్పుని దాచుకుంది, చక్కని జీవితాన్ని చేజేతులా నాశనం చేసుకోవటం ఏ స్త్రీ మాత్రం ఇష్టపడుతుంది?

కాని.... ఆర్నెల్ల తర్వాత తన పాపం మచ్చల రూపంలో తనని తరుముతున్నది!

ఈ మచ్చలు వళ్ళంతా ప్రాకి క్షణక్షణం నరకం చూపిస్తూంటే తను బ్రతకలేదు! బ్రతికి భరించలేదు!




ఉచితం! ఉచితం!! ఉచితం!!!

మీరు కూడా మా స్కీములో సభ్యులుగాచేరి సీల్ డిష్ ఉచితంగా పొందండి.

మా వద్ద బిందెలు, డిన్నర్ సెట్స్, కారియర్స్, వాటర్ డ్రమ్ములు, డిష్‌లు వాటర్ ఫిల్టర్స్, ఆయిల్ క్యాన్లు, గిన్నెల సెట్స్, మొదలైన సీలు సామాన్లు మరియు KALI BRAND కాపర్ బాటమ్ సీలు సామాన్లు సరసమైన ధరలకు లభించును.

ఊర్వశి వెరైటీ సెంటర్

ఏలూరురోడ్, రామ మందిరం ఎదురు, ఫోన్ నెం. 72016

విజయవాడ – 2

SIVAJI/605/81

పవిత్ర రుద్రాక్ష

1 నుండి 14 ముఖములు గల పవిత్ర రుద్రాక్షలు, చందనం, తులసి, పసుపువన్నె మరియు గులాబీరంగుల జపమాలలు, శిలాజిత్తు, గోరోచనం, దక్షిణావర్త శంఖము, అదృష్టమును కల్పించే శ్రేష్ఠమైన రాళ్లు లభించును. కోరినవారికి ధరలపట్టి పంపబడును. హిందీ లేక ఇంగ్లీషులో వ్రాయండి.

Shree Jagdamba Bhawan
(A.M.) Sonepat-131 001.

డా॥ పి. వి. కె. రావ్, B.A.
వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్టు.
వివాహము వాయిదా వేయనవసరములేదు.



హస్తప్రయోగం, నరముల బలహీనత, శీఘ్రస్ఖలన, ములకు ఆయుర్వేదచికిత్స పోస్టుద్వారా చికిత్స కలదు.
రావ్వూస్ క్లినిక్,
టి. బి. రోడ్ 10 01.
ఫోన్ : 700. —తెనాలి

వెలువడింది!

చందుసోంబాబు ప్రేమజ్వాల



రు. 15-00 M.O. చేయండి
పోస్టుఖర్చులకు వి పి. పెడతాం.
ప్రతులకు: అరుణా పబ్లిషింగ్ హౌస్
ఏలూరు రోడ్డు, విజయవాడ-2.
ఫోన్ : 61181

చంద్రం తనని వంచించేడా? అమృత భాండం లాంటి తన జీవితంలో విషం కురిపించేడా? పెళ్ళికాని మనిషి! అందులో మిలటరీ వాడు! కనిపించిన ఆడదానితోనల్లా తిరిగి తిరిగి.... వళ్ళంతా జబ్బులు పెట్టుకుని-చివరకి మారుమూల సుఖంగా బ్రతుకుతూన్న తన జీవితంలో నిప్పులు కురిపించి తప్పుకున్నాడా?

తననిలా దగా చేసేడా?

భారతి భరించలేక పోతోంది!

ఆవేశంగా అలమరలో పెన్ను తీసుకుని కాగితం మీద తన బలహీనతనంతా ఎక్కించి భర్తకి కనిపించే చోట పెట్టింది.

ఒక్క వూపున వంటగదిలో కెళ్ళింది.

కిర్సనాయిలు డబ్బా నిండుగా నవ్వింది.

భారతి కచ్చిగా డబ్బాయెత్తి కిర్సనాయిలంతా మీద క్రుమ్మరించుకొంది.

మరి కాస్సేపటిలో పిల్లలూ-భర్తా వచ్చేస్తారు.

ఈ లోపునే తన పాడు బ్రతుకు అంతమయి పోవాలి! అగ్గిపుల్ల గీసి అంటించుకునే లోపున భారతి మనసు మరోవిధంగా ఆలోచించటం మొదలెట్టింది!

ఎలాగూ తన జీవితం ఈ క్షణంతో ఆఖరు! కాని.... అంతమయ్యేటప్పుడు తనెందుకు భర్తదృష్టిలో పతితగా నిలబడాలి! అతనికి ప్రియమైన ఇల్లాలిగానే, ఆప్తురాలిగానే పోవటం మంచిది! ఈ నిజం తనతోనే కాలి బూడిద కావాలి!

భారతి భర్తకి రాసిన వుత్తరం తెచ్చి వంటగది గొళ్ళెం పెట్టింది. దానికి నిప్పంటించింది. ఆ మంట వంటిని కావలించుకొంది.

మరుక్షణం మంటలు నాలుకలు చాచి భారతిని ఆప్యాయంగా చుట్టబెట్టేయి. భరించలేని ఆ మంటకు భారతి పెట్టే కేకలు ఇల్లంతా మారుమ్రోగేయి?

జనం మూగి తలుపులు బ్రద్దలు కొట్టేరు.



ఆయన ?

గుర్నాధం మంచం మీద వున్నాడు
"ఆయన్ని పిలుచుకొచ్చానండి...."
అంది భార్య లక్ష్మి.
"ఎవరు. డాక్టర్ నేనా ?" అడిగాడు గుర్నాధం.
"ఇంక డాక్టర్ తో లాభం లేదన్నారుగా.... ఎందుకైనా మంచిదని లాయర్ ను పిలుచుకొచ్చాను" అంది లక్ష్మి.

—విజేంద్రనాధ్ ప్రసాద్ (ఆదోని)

వికృతంగా కాలి కట్టెలా అయిపోయి భారతి శరీరం చూసి భయంగా వెనక్కి తగ్గేర

అప్పుడే లోనికొచ్చిన శేఖరం తన భార శరీరాన్ని చూసి మ్రాన్పడి పోయేడు! పిల్ల భయపడి శేఖరానికి అతుక్కుపోయేరు!

'ఎంతో అన్యోన్యంగా వుండేవారు! ఏ వె చ్చిందో? పాపం! అన్యాయంగా చచి పోయింది!' అనుకున్నారు జనం!

తన భార్య ఎందుకింత దారుణంగా దగ చేసిందీ ఈ నాటిక్కూడ అంతుపట్టని వి యం శేఖరానికి.

తన వంటిమీద ఏర్పడిన మచ్చలకి త జీవితంలో ఏర్పడ్డ మచ్చ ఎంతమాత్రం కా ణం కాదని- వైటమిన్ లోపం వల్ల వచ్చిన మచ్చలు మందు తీసికొంటే తగ్గిపోతాయని తెలియని భారతి తన తప్పుకు తానే శిక్ష వేసు కుంది! తన జీవితంలో ఏర్పడ్డ ఈ నీడ ఎంతో సేపు నిలవదని మరి కాసేపటకి అలముకొనే చీకటిలో అది ఏకమైపోతుందని ఆమె గ్రహించలేక పోయింది. తన బలహీనతకు తనే బలయిపోయింది.

ఏ పాదాలైతే తన సౌందర్యానికి తొలి సోపానాలని తలచి గర్వపడిందో-అవే తన అందమైన జీవితాన్ని ఆఖరి మెట్టు మీద త్రోసేసేయని తెలియని భారతి-జీవితాన్ని అగ్నిదేవుడికి ఆహుతి చేసింది. ✱